స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విద్యారంగ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే సీఎం రాజకీయాలు
- హైడ్రాను రద్దు చేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

2

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 69 | మంగళవారం, 28 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 69 | TUESDAY, JULY 28, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |



## పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన

### మోడీ, అమిత్ షాల క్షమాపణలకు పట్టు

- గందరగోళం మధ్యే సభ ముందుకు పేపర్ లీకేజ్ సవరణ బిల్లు
- బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్
- బిల్లు ప్రాధాన్యం దృష్ట్యా చర్చకు అనుమతించిన స్పీకర్
- విపక్ష సభ్యుల ఆందోళనతో సభను వాయిదా వేసిన స్పీకర్ ఓంబిర్లా

న్యూఢిల్లీ: పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం కొనసాగింది. విద్యార్థులపై కేసులు ఎత్తివేత మొదలు, లాఠీఛార్జికి నిరసనగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఉభయ సభల్లో సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. గందరగోళం మధ్యే ప్రభుత్వం పేపర్ లీకేజీల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. దీనిపై మాట్లాడేందుకు స్పీకర్ ఆహ్వానించినా విపక్షాలు ముందుకు రాలేదు. నీట్'యజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా మిగతా 2లో..

# రంగనాథ్‌ను తప్పించండి

**హైడ్రా కమిషనర్ స్థానం నుంచి తొలగించాలని హైకోర్టు ఆదేశం**

- పదేపదే కోర్టు ఉల్లంఘనలకు పాల్పడడంపై ఆగ్రహం
- ఇలాంటి వ్యక్తి అదే పోస్టులో కొనసాగడం సరికాదు
- లోతుకుంట భూముల వ్యవహారంపై హైకోర్టు విచారణ
- కోర్టులంటే గౌరవం ఉందంటూ క్షమాపణలు కోరిన రంగనాథ్

హైదరాబాద్, జులై27 (వార్త వేదిక సూర్య): హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన్ను హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలని సీఎస్‌ను ఆదేశించింది. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులను ఆశ్రయించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని పేర్కొంది. ఉన్నతాధికారిగా ఉన్న రంగనాథ్.. కోర్టు ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని ఆక్షేపించింది. మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంట భూములకు సంబంధించి గతంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను హైడ్రా ఉల్లంఘించిందంటూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు ఆదేశాలు ఉన్నా.. ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారని పేర్కొంది. ఒకే పిటిషన్‌కు సంబంధించి పలుమార్లు కోర్టు ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ ధిక్కరించడం నేరమని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కోర్టుకు ఆయన హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని దీనిపై పూర్తి స్థాయిలో అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు. అఫిడవిట్‌లో రంగనాథ్ క్షమాపణ కోరారు. కోర్టుల పట్ల పూర్తిస్థాయి నమ్మకముందని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబర్ 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమిలోకి వెళ్లలేదని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, దీనికి కారణమేంటని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ క్రమంలో రంగనాథ్‌ను తొలగించాలని పేర్కొంటూ.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని ఆదేశించింది. లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు మిగతా 2లో..




### ల్యాండ్ మాఫియా, కబ్జాదారులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారు

- 63 కంటెంప్ట్ కేసులూ బడా భూకబ్జాదారులు వేసినవే
- రూ.లక్షల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములు కాపాడా
- హైడ్రా కమిషనర్ స్థానం నుంచి రంగనాథ్‌ను తప్పించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో రంగనాథ్ కీలక వ్యాఖ్యలు

2 లో..

### రంగనాథ్‌కు సర్కార్ అండ?

- న్యాయపరమైన పోరాటానికి సిద్ధమవుతున్న ప్రభుత్వం
- న్యాయ కోవిదులతో చర్చించి అప్పీల్ చేసే అవకాశం
- హైడ్రాను రద్దు చేయాలని బిజెపి డిమాండ్

2 లో..

## ఏ ఒక్క విద్యార్థి కూడా.. ఆకలితో ఉండకూడదు

- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పథకం ప్రారంభిస్తున్నాం
- విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం
- అల్పాహార పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క



మధిర, జులై27 (వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అల్పాహార పథకాన్ని ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి పేర్కొన్నారు. ఖాళీ కడుపుతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాఠాలపై ఏకాగ్రత చూపలేకపోతున్నారని, వారి మిగతా 2లో..





## మా పెద్దిని కాపాడండి

- మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ పరామర్శ
- హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కెసిఆర్

హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య): మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. ఎర్రవెల్లిలోని నివాసం నుండి బయలుదేరి హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి చేరుకున్నారు. కేసీఆర్ యశోద ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. పెద్ది కుటుంబసభ్యులకు కేసీఆర్ మనోధైర్యాన్ని అందించారు. కేసీఆర్ వెంట బీఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు. రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్న పెద్దికి ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రాగా.. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు.

## సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

- కాంగ్రెస్ వచ్చినా మారని పరిస్థితి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



న్యూఢిల్లీ: గత బీఆరఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆరఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వింత ప్రవర్తన, మొండి వైఖరి వల్లే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోయిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో మిగతా 2లో..

## ఉత్తరాంధ్ర గ్రోత్ ఇంజన్‌గా భోగాపురం ఎయిర్‌పోర్టు

### విమానాశ్రయ ప్రారంభోత్సవంపై సిఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి, (వార్త వేదిక సూర్య): భోగాపురం ఎయిర్ పోర్టుతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఉత్తరాంధ్ర ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాలకు గ్రోత్ ఇంజిన్‌గా భోగాపురం మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలో భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీ య విమానాశ్రయం ప్రారంభోత్సవంపై ఏపీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. ఆగస్టు 1వ తేదీన ప్రధాని మోదీ చేతుల విదుగా ఈ విమానాశ్రయం ప్రారంభం అవుతుందని తెలిపారు. 2,703 ఎకరాల విస్తీర్ణంలో రూ.4,727 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు వివరించారు. ఈ విమానాశ్రయంలో 3,800 విటర్ల రన్‌వే ఉందని గుర్తు చేశారు. తొలి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికుల సామర్థ్యం ఈ విమానాశ్రయం కలిగి ఉందన్నారు. 500 ఎకరాల్లో ఏవియేషన్ హబ్, 136 ఎకరాల్లో ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆగస్టు 1వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ చేతుల విదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే భద్రత, ట్రాఫిక్, అతిథుల స్వాగత ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ప్రతి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు నిర్దిష్ట గడు వులో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్‌తో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.



2 లో..

## ఇషా.. పసిడి గురి

- 25 మీ. పిస్టల్‌లో స్వర్ణం
- మనూ కాంస్యానికే పరిమితం
- షూటింగ్ ప్రపంచ కప్

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 69
మంగళవారం 28 జులై, 2026

# ఆదర్శంగా మహేశ్వరం తెలంగాణ మోడల్ స్కూల్

- స్కూల్‌ను సందర్శించిన సీఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్, జులై27 (వార్త వేదిక సూర్య): మహేశ్వరంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిదునాక్మికంగా సందర్శించారు. సోమవారం మోడల్ స్కూల్‌ను సందర్శించి పాఠశాలలో విద్యా బోధన, మౌలిక వసతులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఆయన వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపు వంటి అంశాలపై విలువైన సూచనలు, మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశిరచుకుని వాటి సాధన కోసం క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో ముందు కు సాగాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొంటూ, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సాంకేతిక వనరులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలల ను పూర్తిస్థాయిలో వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చా రు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, సైన్స్ ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, వసతి గృహాలు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ఉపాధ్యాయులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన వసతుల మంజూరుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల సమయాల్లో విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు సేవలను పాఠశాల వరకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటిన ప్రధాన కార్యదర్శి, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీ శశాంక్, శ్రీ కృష్ణ ఆదిత్య జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇషా.. పసిడి గురి

హాంగ్‌ఝౌ (చైనా): భారత వర్ధమాన షూటర్ ఇషాసింగ్ అంతర్జాతీయ స్థాయిలో మరోసారి మెరిసింది. వరల్డ్ కప్ షూటింగ్ మహిళల 25మీ. పిస్టల్ విభాగంలో స్వర్ణ పతకం కొల్లగొట్టింది. ఈక్రమంలో ఒలింపిక్ పతక విజేత మనూ భాకర్‌కు హైదరాబాదీ షాకిచ్చింది. దాంతో స్టార్ షూటర్ మనూ కాంస్యానికే పరిమితం కావాల్సి వచ్చింది. ఎనిమిదిమంది షూటర్లు తలపడిన సోమవారంనాటి 25 మీ. పిస్టల్ ఈవెంట్ హోరాహోరీగా సాగింది. అయితే 21 ఏళ్ల ఇషా అమోఘమైన ప్రదర్శన చేసి 40 హిట్లు నమోదు చేయడం ద్వారా పసిడి పతకం సొంతం చేసుకుంది. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన మనూభాకర్ (28 హిట్లు) కాంస్యంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.. చైనాకు చెందిన జాంగ్ (37) రజత పతకం నెగ్గింది. అంతకుముందు క్వాలిఫికేషన్ రౌండ్‌లో మనూభాకర్ (586-20ఎక్స్)టాప్‌లో నిలిచింది. ఇషా (585-18ఎక్స్) రెండో స్థానం దక్కించుకుంది. ఈ సీజన్‌లో ఇషాసింగ్‌కిది రెండో స్వర్ణం కావడం విశేషం.



## విద్యారంగ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే సీఎం రాజకీయాలు

- హైడ్రాను రద్దు చేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్, జులై27 (వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజల దృష్టి మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో పోటీ వయస్సును 21 ఏళ్లకు తగ్గించే ప్రతిపాదనను తెరపైకి తెచ్చారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నిధులు, అధ్యాపకుల కొరతతో తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని, విద్యాశాఖలో పూర్తిగా విఫలమైన ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరారు. యువతకు అవకాశాలు కల్పించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు ఉంటే పార్టీ, ప్రభుత్వంలో యువ నాయకత్వానికి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. అదే సందర్భంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించిన రాంచందర్ రావు, జేఎన్‌టీయూ పరిశోధన ఆధారంగా రూపొందించిన శ్రీమన్ భగవద్గీత గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకం యువతలో ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, మానవీయ విలువలను పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మరోవైపు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను పదవి నుంచి తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను బీజేపీ స్వాగతిస్తున్నట్లు రాంచందర్ రావు తెలిపారు. హైడ్రా పేరుతో సామాన్య ప్రజలు, రైతులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ఆ వ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆదేశాలను ధిక్కరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ప్రభుత్వం చట్టానికి లోబడి వ్యవహరించాలని, లేదంటే ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# రంగనాథ్‌ని తప్పించండి

(మొదటి పేజీ తరువాయి)

చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం.. లోతుకుంట పైవేటు భూములపై హైడ్రా జోక్యాన్ని తప్పుబట్టింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని.. రంగనాథ్‌ను తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలు తెలిపారు. కోర్టులు, న్యాయ వ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం వెళ్లలేదని కోర్టుకు వివరించారు. ఈ విషయంలో పిటిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూడా రంగనాథ్ తన అఫిడవిట్‌లో తెలిపారు.

## ల్యాండ్ మాఫియా, కబ్జాదారులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారు

హైదరాబాద్, జులై 27 (వార్త వేదిక సూర్య): హైడ్రా కమిషనర్‌గా చెరువులు, పార్కులు రక్షించానని రంగనాథ్ పేర్కొన్నారు. రూ.1.50 లక్షల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములు కాపాడామని వెల్లడించారు. చెరువులు, పార్కులు, వేల ఎకరాల ప్రభుత్వ భూములను కాపాడామని తెలిపారు. బడా బాబులు ఆక్రమించిన వందల ఎకరాలను ధైర్యంగా కాపాడినట్లు చెప్పుకొచ్చారు. ల్యాండ్ మాఫియా, కబ్జాదారులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. శాంతా శ్రీరామ్ అనే స్థిరాస్తి సంస్థ లోతుకుంట భూమి కొట్టేయాలని చూసిందని ఆరోపించారు. సుమారు రూ.10 వేల కోట్ల విలువైన భూమిని కొట్టేయాలని చూసిందని పోర్కొన్నారు. అనుమతి లేకుండా హెరిటేజ్ గుట్టలను బ్లాస్టింగ్ చేస్తున్నారని విమర్శించారు. శాంతా శ్రీరామ్ సంస్థ చెట్లు, గుట్టలను విచ్చలవిడిగా విధ్వంసం చేసిందని వెల్లడించారు. సేవ్ ది రాక్స్ సొసైటీ ఫిర్యాదుతో హైడ్రా రంగంలోకి దిగిందని స్పష్టం చేశారు.

**ఆ కేసులన్నీ భూకబ్జాదారులు వేసినవే..**

తనపై ఉన్న 63 కంటెంప్ట్ కేసులు బడా భూకబ్జాదారులు వేసినవే అని రంగనాథ్ వెల్లడించారు. బతుకమ్మకుంట చెరువును మింగేయాలని ఒకరు చూశారని, రూ.వేల కోట్ల విలువైన లోతుకుంట భూమిని కొట్టేయాలని మరొకరు చూశారని ఆయన స్పష్టం చేశారు. సామాన్యుల ప్లాట్లు కొట్టేసి బడా కాంప్లెక్సులు కట్టాలని సంధ్యా శ్రీధర్‌రావు చూస్తున్నారని ఆరోపించారు. సింగరేణి కార్మికుల ప్లాట్లను కొట్టేయాలని నల్ల మల్లారెడ్డి చూశారని రంగనాథ్ ఆరోపించారు. విలువైన సామాన్యుల ప్లాట్లు, ప్రభుత్వ భూములను ముఖీం ఆక్రమించారని మండిపడ్డారు. అక్రమార్కులందరికీ హైడ్రా కమిషనర్‌గా అడ్డు పడడటమే నేను చేసిన తప్పిదమని తన ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారులు వేసిన కేసులే తన మీద ఉన్న 63 కోర్టు ధిక్కార కేసులు ఉన్నాయని రంగనాథ్ స్పష్టం చేశారు. అన్నింటినీ చట్టపరంగానే ఎదుర్కొంటానని ధీమా వ్యక్తం చేశారు. తనకు న్యాయస్థానాలు, చట్టాలపై పూర్తి నమ్మకం, గౌరవం ఉందని అన్నారు. గత, ప్రస్తుత, భవిష్యత్ ప్రభుత్వాలు ఏ బాధ్యతలు ఇచ్చినా పనిచేస్తానని వెల్లడించారు.

# రంగనాథ్‌కు సర్కార్ అండ?

హైదరాబాద్, జులై27 (వార్త వేదిక సూర్య): హైడ్రా చీఫ్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా ప్రభుత్వం నిలవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని తెలంగాణ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని అభిప్రాయ పడింది. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో న్యాయ సలహాలు తీసుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోందని సమాచారం. ఇదిలావుంటే హైదరాబ్రాను రద్దు చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. రాష్ట్రంలో హైడ్రాను నిషేధిస్తే పేదల ఇళ్లు సురక్షితంగా ఉంటాయని తెలంగాణ బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ అంశంపై సోమవారం ఆయన స్పందించారు. ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని అభివర్ణించారు. రంగనాథ్‌ను బలిపశువు చేశారని చెప్పారు. రేవంత్, ఎంఐఎం కనుసన్నల్లో హైడ్రా నడిచిందని విమర్శించారు. ఫాతిమా కాలేజీ, బడాబాబుల జోలికి హైడ్రా వెళ్లడంలేదని గుర్తు చేశారు. తొలి నుంచి పేదల ఇళ్లే హైడ్రా టార్గెట్ చేసిందని మండిపడ్డారు. హైడ్రాను రద్దు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కారును టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. కోర్టు ఆదేశాలను ప్రతిపక్ష బీఆరఎస్, బీజేపీలు స్వాగతించాయి.

# పార్లమెంట్‌లో ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణల తో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇప్పటివరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టేవి. కానీ ఇకపై ఇలాంటి అక్రమాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్) ప్రత్యేక దర్యాప్తు చేపట్టనుంది. ఇప్పటివరకు దర్యాప్తు పూర్తి చేసేందుకు నిర్దిష్ట గడువు ఉండేది కాదు. కొత్త బిల్లు ప్రకారం.. రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేయడం తప్పనిసరి కానుంది. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. రోజువారీ విచారణలో భాగంగా కేసులను మరింత వేగంగా పరిష్కరించనున్నారు. కొత్త బిల్లు ప్రకారం.. కేసు నమోదయ్యాక మడు నెలల్లో తీర్పును వెలువరించాలి. హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు నిర్ణయించారు. అప్పీల్‌పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచడం సహా ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పలుమార్లు చెప్పారు. నయా టెక్నాలజీ ద్వారా పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం సహా సాంకేతిక సంస్కరణలు, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులపై సిఫార్సులు చేసేందుకు నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది కేంద్రం. దీంతో పాటు కేంద్ర విద్యాశాఖ లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి.. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు. కాగా.. పరీక్షల అక్రమాలపై కేంద్రం ఇప్పటికే పాలనాపరమైన చర్యలు ప్రారంభించింది. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ)లో 47 మంది అధికారులను తొలగించినట్లు సమాచారం. అలాగే పరీక్షల నిర్వహణ విధానంలో మార్పులు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో సంస్కరణలు, సాంకేతిక భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ నేడు ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళనల నడుమే ఈ బిల్లు సభ ముందుకు వచ్చింది. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ బిల్లుపై సూచనలను మధ్యాహ్నం ఒంటిగంటల వరకు సమర్పించవచ్చని స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు తెలిపారు. అలా సవివర చర్చకు తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ బిల్లు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని, దీనిపై చర్చ నుంచి సభ దృష్టి మళ్లకుండా చూడాలని విపక్షాలకు సూచించారు. మరోవైపు, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ఇదంతా పైపై మెరుగు అని మండిపడ్డాయి. అదే సమయంలో ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో ఘన స్వాగతం పలకడాన్ని తప్పుపట్టాయి. జులై 20న 'చలో సంసద' పేరిట చేపట్టిన నిరసనల్లో విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని ఖండించాయి. దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. నీట్ సహా పలు పరీక్షల పేపర్‌లు లీక్ కావడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. దాంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చింది.



## ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యాస సామర్థ్యాన్ని పెంచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సహజ వనరులు ఎంత ముఖ్యమో, మానవ వనరులు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్న డిప్యూటీ సీఎం.. మానవ వనరుల అభివృద్ధిపై పెట్టుబడి పెడితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించడం చిన్న విషయం కాదని, ఇది దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో కూడా అరుదైన కార్యక్రమమని వ్యాఖ్యానించారు. ఈ పథకాన్ని రాబోయే మడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు. విద్యార్థులకు వారంలో మడు రోజులు పాలు, మరో మడు రోజులు రాగి జావ అందించేలా మెనూను రూపొందించామని వెల్లడించారు. పాలన అంటే అధికారం చెలాయించడం కాదని.. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన పాలన అని భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందించిన సమయంలో వారి కళ్లలో కనిపించిన ఆనందమే ప్రభుత్వ పనితీరుకు నిజమైన గుర్తింపు అన్నారు. మధిర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేశామని, మహిళలకు ప్రతి ఏడాది రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వెల్లడించారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా అభివర్ణించడం సరైంది కాదని.. అలా మాట్లాడేవారు పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యానిస్తున్నారని భట్టి విమర్శించారు. మధిర ప్రజలు తనను గెలిపించడం తోనే కాంగ్రెస్ పార్టీ తనకు డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అల్పాహార పథకం కేవలం మధిర నియోజకవర్గానికే పరిమితం కాదని, తెలంగాణలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశలవారీగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. 2014లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బొగ్గు గనులను పారదర్శకంగా వేలం పాట ద్వారా కేటాయించాలని ఆదేశించినప్పటికీ, గత బీఆరఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. నూతన బొగ్గు బ్లాకులు లభించక, ఆదాయ మార్గాలు మసుకుపోయి సింగరేణి వెనుకబడిపోవడానికి కేసీఆర్ ద్రోహమే కారణమని ఆయన ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, గతంలో కేంద్రం ఇచ్చే రూ. 525 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. 2015లోనే ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినప్పటికీ, నాటి కేసీఆర్ ప్రభుత్వం ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, ఇటీవల ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చొరవ తీసుకుని నైని కోల్ బ్లాక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులను ఇప్పించినట్లు వెల్లడించారు. అలాగే తాడిచర్ల‘2 బ్లాక్‌ను కూడా కేంద్రం సింగరేణికి కేటాయించిందని, మణుగూరులోని ఒక బ్లాక్‌ను వేలంలో ఉంచామని తెలిపారు. అయితే ఈ వేలంలో సింగరేణికి పోటీగా తెలంగాణ జెన్కో పాల్గొనడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జెన్కో టెండర్ నుంచి తప్పుకుని, ఆ బ్లాకులు సింగరేణికి దక్కేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై సీఎంకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఈ మడు కొత్త బ్లాకులు సింగరేణికి దక్కితే సుమారు 6,500 మందికి ఉద్యోగావకాశాలు రావడంతో పాటు, 830 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి, దాదాపు రూ. 1.95 లక్షల కోట్ల టర్నోవర్‌తో సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ పరీక్షల చట్టం గురించి మాట్లాడుతూ.. 2024లోనే ఎలాంటి డిమాండ్లు, నిరసనలు లేకపోయినా ముందస్తు జాగ్రత్తగా ఈ యాంటీ‘పేపర్ లీక్ బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా పేపర్ లీకేజీలకు పాల్పడాలంటే భయపడేలా, గుండెలాగిపోయే స్థాయిలో అత్యంత కఠినమైన నిబంధనలతో ఈ చట్టాన్ని రూపొందించామని చెప్పారు. విద్యా వ్యవస్థలో మార్పుల కోసం ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా స్వాగతిస్తుందని భావిస్తే, వారు చట్టాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం విచారకరమన్నారు. ఫలితాలు వచ్చిన వేళ నిరాశతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారిలో ధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చివరగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన దాడి ఘటన తీవ్ర బాధాకరమని, దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణ జరుపుతోందని పేర్కొన్నారు.






## శంషాబాద్ అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమీక్ష

రాజేంద్రనగర్, జులై 27 (వార్త వేదిక సూర్య) :



శంషాబాద్ మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక ప్రగతి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, మండల పరిధిలోని గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రేటర్ స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్మికులకు సెలవులు అమలు చేయాలి: జైపాల్ రెడ్డి

రాజేంద్రనగర్, జులై 27 ( వార్త వేదిక సూర్య ) :



ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహాతోకు తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 15 క్యాజువల్ సెలవులు, 8 పండుగ సెలవులు, మహిళలకు 120 రోజుల ప్రసూతి సెలవులను గ్రేటర్ స్పెషల్ కమిషనర్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపై స్పందించిన జోనల్ కమిషనర్ వికాస్ మహాతో, కార్మికులకు వర్తించే సెలవులను తప్పనిసరిగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎం. మద్దిలేటి, బి. రాములు, సుఖమ్మ, జ్యోతి, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ జ్ఞాపకానికి అత్యున్నత నివాళి.. ఆకలితో ఉన్నవారికి అన్నదానం

రాజేంద్రనగర్, జులై 27 ( వార్త వేదిక సూర్య ) :



తల్లిని కోల్పోయిన లోటు జీవితాంతం తీరనిది. అయితే ఆమె చూపిన ప్రేమ, మానవత్వం, దాతృత్వాన్ని సేవా కార్యక్రమాల ద్వారా కొనసాగించడం గొప్ప స్ఫూర్తినిస్తుందన్ని పేర్కొన్నారు.సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నెపు ప్రభు ముదిరాజ్ తల్లి వర్ధంతి సందర్భంగా 11వ సంవత్సరం స్మారకంగా శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పేదలు, కార్మికులకు అన్నదాన కార్యక్రమం నర్రగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను గౌరవించడం, అవసరమైన వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి జీవిత ధర్మం అనే సందేశాన్ని పాల్గొన్న వారు పంచుకున్నారు. తల్లి జ్ఞాపకాన్ని సేవా కార్యక్రమాలతో చిరస్థాయిగా నిలబెట్టడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల యాదగిరి, ఇండిగో ఎయిర్‌లైన్స్ మేనేజర్ అరుణ్ ముదిరాజు, సుదర్శన్, గిలకరాజు, సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ కార్మికులు సతీష్ ముదిరాజ్, లింగం యాదవ్, రాజు గౌడ్, మల్లేష్‌తో పాటు విజయ్, శ్రీనివాస్ చారి, దేవేందర్, శైలేందర్, రవి, సురేందర్, రాజు యాదవ్, ఉదయ్ కుమార్, కుంభోజు ప్రవీణ్, బంధుమిత్రులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘ బలోపేతమే లక్ష్యంగా తొలి సమావేశం



అధ్యక్షులు - మంద జగన్

సికింద్రాబాద్, జులై 27(వార్త వేదిక సూర్య)

పద్మశాలి సంఘ బలోపేతమే లక్ష్యంగా తొలి సమీక్ష సమావేశం నిర్వహించానాని అధ్యక్షులు మంద జగన్ అన్నారు. ఈ సమావేశంలో సంఘ బలోపేతం, సభ్యుల ఐక్యత, భవిష్యత్ సేవా కార్యక్రమాలు, సామాజిక అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ కన్నెపల్లి రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, సమాజ అభ్యున్నతి కోసం ప్రతి సభ్యుడు సేవా భావంతో పనిచేయాలని సూచించారు. యువతను సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంతో పాటు విద్య, ఉపాధి, సామాజిక సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మంద జగన్ మాట్లాడుతూ, సికింద్రాబాద్ పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. కార్యవర్గ సభ్యులందరి సహకారంతో సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సభ్యులు చింతకింది మల్లేష్, భోగ సంజీవ్ కుమార్, ఒగ్గు శ్రీధర్, గబ్బెట రాజు, చేరుపల్లి శ్రీకాంత్, వెల్దండ సాయి, చింతకింది సాయి కిరణ్, శ్యామల శివ, ఆనందాస్ కరుణాకర్, తౌటం సతీష్, కర్నాటి ఆనంద్, వెల్లండి శ్రీకాంత్, పులి శివకుమార్, ఆమంచ రాము, తిరుమల రవి తదితరులు పాల్గొని సంఘ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సమావేశం అనంతరం సభ్యులందరూ సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తీర్మానించారు.

# నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం చేయాలి: సీపీఐ డిమాండ్




రాజేంద్రనగర్, జులై 27 ( వార్త వేదిక సూర్య ) :

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో నీట్ పేపర్ లీక్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళు లర్పించారు. సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావు మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ కారణంగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉద్యమ ఫలితంగానే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్‌లో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జీ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాలకులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జే ఆనంద్ గౌడ్, జే విజయానంద్ గౌడ్, పసుపుల జయరాం, పసుపుల సుదర్శన్, కన్నగారి లక్ష్మి, మునీశ్వరి, ఎండీ సలీం, సయ్యద్ ఖాజా, జి సత్యం, సి. హెచ్. నర్సిరెడ్డితో పాటు సీపీఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లాపూర్ ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి



పేదల కోసం పాఠశాల, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి

ప్రభుత్వ భూములపై కబ్జాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, జులై 27 (వార్త వేదిక సూర్య) :

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్‌లో సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్--18లోని ప్రభుత్వ భూమిని సందర్శించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో సుమారు నాలుగు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని పేద ప్రజల ప్రయోజనాల కోసం కాపాడామని తెలిపారు. ఆ స్థలంలో తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలతో పాటు స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ లక్ష్యంతో జీహెచ్ఎంసీ సహకారంతో రూ. 50 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు కోట్ల రూపాయల విలువైన ఈ ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. జిల్లా కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ భూమికి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భూమిని పరిరక్షించే చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ స్థలంలో వీలైనంత త్వరగా పాఠశాల భవనాల నిర్మాణానికి అవసరమైన బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలను నిర్మించాలని కోరారు. ఒకవేళ ప్రస్తుత ప్రభుత్వం సహకరించకపోతే, భవిష్యత్తులో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పాఠశాల భవనాలను తప్పకుండా నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయంలో రెవెన్యూ అధికారులు, హైడ్రా అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా అధికారులు వ్యవహరించాలని హెచ్చరించారు. అదే సమయంలో చెరువుల పరిరక్షణ, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న హైడ్రా కమిషనర్‌కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, అయితే ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్ణయాలు లేదా చర్యలు తీసుకుంటే మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ సభియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, లింగాల ఐలయ్య, పిల్లి తిరుపతి, జిలాని, నూర్ ఖాన్, మోయిజ్, రియాజ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## "సరైన ఓటర్ల జాబితా... బలమైన ప్రజాస్వామ్యానికి పునాది"

బిఆర్ఎస్ నాయకులు - రాజేష్

సికింద్రాబాద్, జులై 27(వార్త వేదిక సూర్య)

"సరైన ఓటర్ల జాబితా... బలమైన ప్రజాస్వామ్యానికి పునదాని" బిఆర్ఎస్ నాయకులు రాజేష్ అన్నారు. సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని జరగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో పేర్ల సవరణ, చిరునామా మార్పు, పేర్ల తొలగింపు వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. యువత, మహిళలు, వృద్ధులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ఓ మల్లికార్జున్, మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శీలం సాయి యాదవ్, జల సాయి, పాక సాయి, బాబా తదితరులున్నారు.

## అయోధ్య నగర్ ప్రధాన రహదారిపై చెత్తకుప్పలను తొలగించండి

కుత్బుల్లాపూర్, జులై 27 (వార్త వేదిక సూర్య):



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు అయోధ్య నగర్ మెయిన్ రోడ్డుపై గార్బేజ్ లిఫ్టింగ్ పాయింట్ వద్ద పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని కోరుతూ స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా చెత్త తీయకపోవడంతో చెల్లాచెదురుగా రోడ్డుపై పడిపోవడంవలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వెంట వెంటనే చెత్తను తొలగించకపోవడం వలన దోమలు అధికమయ్యాయని మలేరియా ,డెంగ్యూ లాంటి అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అంటు వ్యాధులకు తోడు చెత్తదుర్గంధంతో స్థానికంగా నివసించే ప్రజలు ఇళ్లల్లో ఉండే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాకాలం సీజన్లో అంటూ వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉన్నందున అధికారులు ముందు జాగ్రత్తగా ఇక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించి అంటువ్యాధులు సోకకుండా కాపాడాలని స్థానిక ప్రజలు అధికారులకు విన్నవించుకుంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే

పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ టి. నర్సింహా రాజుకు ఘన వీడ్కోలు

బాలానగర్, జులై 27 (వార్త వేదిక సూర్య) :



బాలానగర్ పోలీస్ స్టేషన్ నుండి గచ్చిబౌలి ట్రాఫిక్ సీఐగా బదిలీపై వెళ్లిన సీఐ టి. నర్సింహా రాజుకు బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బాలానగర్ సీఐ జి. ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని నర్సింహా రాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, అల్లాపూర్ సీఐ నవీన్ కుమార్, బాలానగర్ డిఐ సక్రమ్, ఎస్ఐలు హాజీ మియా, సరిత రెడ్డి, వినోద్ కుమార్, ఇతర సిబ్బంది హాజరై నర్సింహా రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సుదీర్ఘకాలం సమర్థవంతంగా సేవలందించిన ఆయన విధి నిర్వహణను కొనియాడారు. ఈ సందర్భంగా డీసీపీ రితిరాజ్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో బదిలీలు సహజమైన ప్రక్రియ అని, ఒక పోలీస్ అధికారి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ గౌరవప్రదంగా వీడ్కోలు పలకడం మంచి సంప్రదాయమని అన్నారు. గచ్చిబౌలి ట్రాఫిక్ విభాగంలోనూ అదే అంకితభావంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం సీఐ టి. నర్సింహా రాజు మాట్లాడుతూ, బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన కాలంలో ఉన్నతాధికారులు, సహోద్యోగులు అందించిన సహకారం తనకు ఎంతో ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో తనకు అండగా నిలిచిన ప్రతి పోలీస్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆ అనుభవాలను అందరితో పంచుకున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 69
మంగళవారం
28, జులై 2026



## రైతులు1962 కు ఫోన్ చేస్తే ఉచితంగా పశువు దగ్గరికి వచ్చి వైద్యం చేసే అవకాశం

### రైతులు అంబులెన్స్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలి

### అంబులెన్స్ కార్యనిర్వాక జిల్లాజిల్లా అధికారి శ్రీహరి

### జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ సాహిదూ

మహేశ్వరం, జులై 27, వార్త వేదిక సూర్య



పశువులు అత్యవసర సమయంలో జబ్బులు పడినప్పుడు రైతులు1962 కు ఉచిత ఫోన్ చేస్తే ఉచితంగా అంబులెన్స్ సిబ్బంది పశువు దగ్గరికి వచ్చి వైద్యం చేసే అవకాశం ఉన్నందున ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని అంబులెన్స్ కార్యనిర్వాక జిల్లాజిల్లా అధికారి శ్రీహరి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ సాహిదూ కోరారు. వర్షాకాలంలో పశువులు వివిధ జబ్బులతో ఇబ్బంది పడుతూ ఆసుపత్రికి వెళ్లలేని స్థితిలో రైతులు అంబులెన్స్ కు ఫోన్ చేస్తే అంబులెన్స్ సిబ్బంది పశువుద్దకే వచ్చి ఉచితంగా మెడిసిన్ తో పాటు వైద్యం చేస్తారు. ఈ అంబులెసులు డాక్టర్ తో పాటు హెల్త్ అసిస్టెంట్ హెల్పర్ అంబులెన్స్ డ్రైవర్ ఉంటారు ఈ సౌకర్యాన్ని రైతులు ఉపయోగించుకోవాలని అంబులెన్స్ కార్యనిర్వాక జిల్లా అధికారి శ్రీహరి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ సాహిదూ తెలిపారు.

## ఓటరు వివరాల ధృవీకరణలో చురుకుగా పాల్గొన్న బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, జులై 27(వార్త వేదిక సూర్య)



మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్‌లో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎల్వో అఖిలతో కలిసి తార్నాక డివిజన్ పరిధిలోని పల్లవి రెసిడెన్సీలో ఇంటింటికీ వెళ్లి ఎస్ఐఆర్ దరఖాస్తులను సేకరించారు. అలాగే ఓటర్ల గుర్తింపు కార్డు (ఓటర్ ఐడీ) వివరాలను పరిశీలించి, కొత్త ఓటర్ల నమోదు, పేర్లు, చిరునామా, ఇతర వివరాల సవరణలు, మార్పులు చేసుకునేందుకు ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని, ఓటరు వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సవరణలు చేయించుకోవాలని ప్రజలను కోరారు. ప్రజలందరూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## మునుగోడు ఎస్సై శోభన్ బాబును సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు మేక మహేందర్

మునుగోడు.వార్త వేదిక సూర్య



మునుగోడు మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శోభన్ బాబును మర్యాదపూర్వకంగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేక మహేందర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు కలిసిన వారిలో మేక నవీన్ రెడ్డి. మేక నాగిరెడ్డి. వరికుప్పల ముత్యాలు. సింగపంగా ఎల్లయ్య. బయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 10న జైలు భరో



### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

నాంపల్లి జులై 27 (వార్త వేదిక సూర్య

నలగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో ఈరోజు సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం సమన్వయ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల, కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుంది అని ఆయన అన్నారు ఎందరో పోరాటాల యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగించిన కిట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాసంత్ర వాదులు పోరాటాలకు సిద్ధమవుతా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు కిట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలని అందుకోసం దేశవ్యాప్తంగా ఆగస్టు 10 నాడు రాష్ట్ర వ్యాప్తంగా జైల్ బరో జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005 రూపొందింది దీన్ని ప్రకారం వ్యవసాయ కూలీలకు కనీసం వంద రోజుల్లో పని కల్పించాలని ప్రస్తుతం రోజుకు 838 రూపాయలు చెల్లిస్తున్నారు దేశంలో మొత్తం వైఎస్ఆర్ కూలీలు 90% కేంద్రం 10% రాష్ట్రాలు భరించాలి ఈ పథకాన్ని ఏటా 26 లక్షల కోట్ల పెంచాలని ఆందోళన జరుగుతుండగా కేంద్రం బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ పేరుని తొలగించి వికసిద్భారత్ గ్రామం ఛీ పేరుని పెట్టడం మార్చి మార్పు చేయడం కాక రాష్ట్ర వాటా పది శాతం నుండి 40 శాతానికి పెంచడం ఘోరమని ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పేరు మారిస్తేనో జీవితాలు మారుతాయి కూలీలు పెరుగుతాయి అంటే ఇది పచ్చి అబద్ధమని కేంద్ర ప్రభుత్వం కష్టజీవులని మోసం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకి కొట్లాడి సాధించిన 42 చట్లని నాలుగు లేబర్ కోట్లుగా మార్చడం రైతులకి పంట గ్యారంటీ మద్దతు ధర లేకుండా చేయడం గోరమైన చర్యని ఈ సందర్భంగా తెలియజేశారు ఆగస్టు పదిన జరిగే జైల్బరో కార్యక్రమాన్ని కార్మికులు కష్టజీవులు రైతు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమనలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సిఐటియు మండల కన్వీనర్ ఎదుర్ల సునీత కో కన్వీనర్ రేవెల్లి యాదయ్య రైతు సంఘం మండల కార్యదర్శి వాషిపాక ముత్తిలింగం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కామనబోయిన ఈశ్వరయ్య కొమ్ము లక్ష్మయ్య జిపి కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అబ్బనబోయిన వెంకటయ్య నీలకంఠం రాములు, ఆకారం కాశయ్య కొమ్ము ముఖేష్ సైదులు రామస్వామి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# నాంపల్లిలో డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల తనిఖీలు





### గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా

### సోదాలు: ఎస్ఐ కే. లింగారెడ్డి

నాంపల్లి జులై 27(వార్త వేదిక సూర్య )

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం కేంద్రంలో నల్గొండ జిల్లా గౌరవ ఎస్పీ శ్రీ శరత్ పవార్ గారి ఆదేశాల మేరకు నాంపల్లి మండల పరిధిలోని పలు వ్యాపార సముదాయాలు, ప్రధాన రద్దీ ప్రాంతాల్లో పోలీసులు డాగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి విస్తృతంగా సోదాలు నిర్వహించారు. నాంపల్లి ఎస్ఐ కే. లింగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని రాజస్థాన్ టీ స్టాల్, కిరాణా షాపులు, పాన్ షాపులు మరియు ఇతర రద్దీ ప్రదేశాలలో గంజాయి, మాదకద్రవ్యాల లభ్యతపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.

?ఈ సందర్భంగా ఎస్ఐ కే. లింగారెడ్డి మాట్లాడుతూ... మండల పరిధిలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. వ్యాపారులు ఎవరైనా అక్రమంగా మాదకద్రవ్యాలు, గంజాయి విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మండలంలో ఎక్కడైనా అనుమానాస్పదంగా గంజాయి గానీ, మత్తు పదార్థాలు గానీ విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో నాంపల్లి పోలీస్ కానిస్టేబుళ్లు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లు ప్రారంభం



నల్లగొండ బ్యూరో, జులై 27 (వార్తా వేదిక సూర్య )

దూరవిద్యలో 2026 -27 సంవత్సరానికి సంబంధించిన డిగ్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ సుంకరి రాజారామ్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో బీఏ, బీకాం,బీఎస్సీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థినిలు ఆగస్టు 7వ తేదీ లోపు ఆన్లైన్లో అప్లై చేసుకోగలరని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆ.ఆ.ఎతీఖశీబ.ఖఆ.అఆ లేదా 8919436579, 7382929758 నెంబర్లకు సంప్రదించగలరు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరించడం ప్రతి శాఖాధికారి బాధ్యత

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

నల్లగొండ బ్యూరో, జులై 27 (వార్తా వేదిక సూర్య )



ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరించడం ప్రతి శాఖాధికారి బాధ్యత అని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి లో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షిస్తూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.అధికారులందరూ సమయపాలన పాటిస్తూ విధులను నిర్వహించాలని అన్నారు.అన్ని శాఖల అధికారులు తమ శాఖల నెలవారీ ప్రగతి నివేదికలను (మంత్లీ ప్రోగ్రెస్ రిపోర్ట్) ఆగస్టు 3లోగా జిల్లా ప్రణాళిక అధికారి (సీపీఓ)కి సమర్పించాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన మహాలక్ష్మి, చేయూత, ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి తదితర పథకాల అమలు పురోగతిపై నివేదికలను ఆగస్టు 3లోపు అందజేయాలని చెప్పారు.జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, భూ- భారతి చట్టం నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ భూములను గుర్తించి పరిరక్షించే చర్యలు చేపట్టాలని తహాశీల్దార్లను ఆదేశించారు. గ్రామపంచాయతీలు, కమ్యూనిటీ హాళ్లు, జాతీయ రహదారులు, ఇతర ప్రభుత్వ శాఖలకు చెందిన భూముల వివరాలను పరిశీలించి, సంబంధిత చట్టంలోని సెక్షన్ల ప్రకారం అవసరమైన గెజిట్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాటి ప్రజావాణిలో 119 దరఖాస్తులు రాగా, రెవిన్యూ డిపార్ట్మెంట్ కు77, ఇతర శాఖలకు 42 వచ్చాయి. జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ,ట్రైనీ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజాలవద్దనుండి విజ్ఞాపణలు స్వీకరించారు.

## ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు కృషి చేయాలి

### మండల స్పెషల్ ఆఫీసర్ ఎం. రాజశేఖర్

గట్టుప్పల.జులై27.వార్త వేదిక సూర్య:



ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు కృషి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఎం రాజశేఖర్ పిలుపునిచ్చారు. గట్టుప్పల మండల కేంద్రం లో ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిజిరామ్జి జలసరి పథకం లో భాగంగా నీటి సంరక్షణపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్రతి నీటి బొట్టు భూమిలోకి ఇంకిపోయేలా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని కోరారు. నీటి సంరక్షణతో భూగర్భ జలాలు పెరిగి నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హిమబిందు, ఎంపిఓ సునీత,సర్పంచ్ లు నామని జగన్నాథం, సింగం వెంకటేశం,బిమానవల్లి రామయ్య,పంకెర్ల ప్రభాకార్, రావుల స్వప్న, చందా శ్రీలత, మేరుగు సలమ్మ,సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పదవులు కాదు... బంధాలే గొప్పవి !



### ప్రజాసేవకులందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చిన 16 వ డివిజన్ కార్పొరేటర్ పెరిక స్వాతి వినాయక్ రాజ్

### సేవలకు సన్మానం... బంధాలకు ప్రాధాన్యం !

నల్లగొండ బ్యూరో, జులై 27 (వార్తా వేదిక సూర్య )



16 వ డివిజన్‌లో సేవలందిస్తున్న ఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తదితర ప్రజాసేవకులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి, ఆషాఢ మాస గోరింటాకు మహోత్సవాన్ని 16 వ డివిజన్ కార్పొరేటర్ పెరిక స్వాతి వినాయక్ రాజ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని పదవుల పరంగా కాకుండా సొంత అక్కాచెల్లెళ్లుగా ఆప్యాయంగా పలకరిస్తూ, గోరింటాకు వేడుకలో భాగస్వాములను చేశారు. ప్రజలకు సేవ చేస్తున్న ప్రతి మహిళను సమానంగా గౌరవిస్తూ, వారి సేవలను అభినందించిన తీరు అందరి ప్రశంసలు అందుకుంది. "ప్రజలకు సేవ చేయడం బాధ్యత అయితే... వారి మనసులను గెలుచుకోవడం నిజమైన నాయకత్వం" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్న కార్పొరేటర్ స్వాతి వినాయక్ రాజ్ నాయకత్వాన్ని పలువురు అభినందించారు.



# నాగర్‌కర్నూల్

# సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేయాలి

## జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ జులై 27 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు నాణ్యతతో అందేలా జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు. వసతి గృహాల తనిఖీలను కేవలం అధికారిక కార్యక్రమంగా కాకుండా విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి సోమవారం, శనివారం తప్పనిసరిగా ఆయా శాఖలకు కేటాయించిన వసతి గృహాలను జిల్లా అధికారులు స్వయంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, భోజనం, పరిశుభ్రత, భద్రత, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల పరిధిలోని వసతి గృహాల తనిఖీలపై జిల్లా అధికారులు సమర్పించిన నివేదికలను కలెక్టర్ క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో నివసిస్తున్న ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిస్థాయిలో పొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం, విద్యాభివృద్ధి దృష్ట్యా వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని హెచ్చరించారు.

వసతి గృహాల్లో ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందుతున్నదా లేదా అనే విషయాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. వంటశాలల పరిశుభ్రత, నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యత, తాగునీటి స్వచ్ఛత, వంట చేసే సిబ్బంది పరిశుభ్రత, భోజనశాల నిర్వహణ వంటి అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని,



విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్యను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

అదేవిధంగా వసతి గృహాల్లో మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, లైట్లు, పడకలు, పరుపులు, కిటికీలు, భద్రతా ఏర్పాట్లు, ప్రహరీ గోడలు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అన్ని మౌలిక సదుపాయాలను పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే వాటిని వెంటనే సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి నిర్దిష్ట గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రతి తనిఖీ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చదువుకు అనుకూలమైన వాతావరణం, రాత్రి వేళల్లో విద్యుత్ సౌకర్యం, గ్రంథాలయం, అధ్యయన గదులు, క్రీడా సామగ్రి, ఆరోగ్య సేవలు, అత్యవసర వైద్య సౌకర్యాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులు తమ సమస్యలను నిర్భయంగా అధికారులకు తెలియజేసే విధంగా విశ్వాసాన్ని కల్పించాలని కలెక్టర్ అన్నారు.

వసతి గృహాల తనిఖీలు నిర్వహించిన అనంతరం సంబంధిత జిల్లా అధికారులు సందర్శనకు సంబంధించిన పూర్తి వివరాలు, ఫోటోలు, గుర్తించిన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను ప్రతి జిల్లా అధికారి తమ అధికారిక 'ఎక్స్' (ఆ) సోషల్ మీడియా ఖాతాలో తప్పనిసరిగా అప్‌లోడ్ చేసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్ అధికారిక ఖాతాకు ట్యాగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దీనివల్ల తనిఖీల్లో పారదర్శకత పెరగడమే కాకుండా, ప్రతి వసతి గృహంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు.

తనిఖీలను కేవలం రికార్డులకే పరిమితం చేయకుండా, ప్రతి సందర్శన ఫలితాలు విద్యార్థుల జీవితాల్లో కనిపించేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. సమస్యలను గుర్తించి నివేదికలు సమర్పించడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారం జరిగే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం జిల్లా యంత్రాంగం యొక్క ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.

సంక్షేమ వసతి గృహాల నిర్వహణలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చిన్నయ్య, దేవ సహాయం , జిల్లా రెవిన్యూ అధికారి పాండు ,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కల్యాణలక్ష్మి చెక్కును అందచేసిన కౌన్సిలర్లు

కొల్లాపూర్ జులై 27( వార్తా వేదిక సూర్య ) :

బికొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని 10వ వార్డుకు చెందిన గౌరం పద్మ కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కును నేడు వారికి అందచేసిన కౌన్సిలర్లు సిబ్బడి నరసింహారావు , బోరెల్లి మహేష్ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కౌన్సిలర్ బోరెల్లి మహేష్ తెలిపారు. కళ్యాణలక్ష్మీ చెక్కును మంజూరు చేసినందుకు మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు. మంత్రి వర్యులు లిజూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారని,గౌరవ మంత్రి సహాయ సహకారాలతో 10వ వార్డు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని,వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు..సైడ్ కాలువలు , సి.సి రోడ్లు,కమ్యూనిటీ భవనాలు మంజూరు చేసుకొని పనులు జరుగుతున్నాయని ,ఇంకా పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపామని కౌన్సిలర్ ఈ సందర్భంగా తెలిపారు.బి కార్యక్రమంలో కడప ప్రకాష్ , మొట్టె శివ కుమార్ , మహేష్ గౌడ్, వెంకటేష్ ,రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## వీధిలైట్లు వెయ్యండి

కొల్లాపూర్ జులై 27( వార్తా వేదిక సూర్య ) :



కొల్లాపూర్ నగర్ పంచాయతీ పరిధిలో ఉన్న, చుక్కాయిపల్లి గ్రామ మూడో వార్డులో కొన్ని విద్యుత్ స్తంభాలకు లైట్లు బిగించి, కొన్నింటికి కనీసం వైరు గుంజకుండా, ఉండడమేంటని గ్రామ నివాసి తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డికే మాదిగ నగర పంచాయతీ ఁ ట్రాన్స్కో అధికారులను ప్రశ్నించారు. ముఖ్యంగా దేవని. గోపాల్ ఇంటి పక్కల టర్నింగ్ పాయింట్ రోడ్డు ఉంది. రాత్రి సమయంలో అక్కడ చీకటిగా ఉండటం వల్ల, టూవీలర్ వెహికల్స్ వారి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి? అదేవిధంగా ఖాళీ స్తంభాల నాటి వైరు గుంజకుండా ట్రాన్స్కో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, మా ఇంటి వెనకనుంచి ఉన్న స్తంభాలకు వీధిలైట్లు వేయ్యండి మహా ప్రభో! అని, గ్రామ యువకులు సదరు అధికారులకు మొరపెట్టుకుంటున్న కనీసం స్పందించడం లేదని గ్రామ యువకుల కథనం మేరకు!! డీకే మాదిగ సదరు అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. తక్షణమే ట్రాన్స్కో అధికారులు స్తంభాలకు వైరు గుంజలని, అదేవిధంగా వైర్ కనెక్షన్ ఇచ్చిన స్తంభాలకు వీధిలైట్లు వెంటనే ఆమర్చాలని, గ్రామ యువకుల తరపున డీకే మాదిగ అధికార యంత్రాంగాన్ని కోరారు.

## కొప్పునూర్ గ్రామంలో LOC మంజూరు చేయించిన మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ జులై 27( వార్తా వేదిక సూర్య ) :



నిమ్స్ హాస్పిటల్, జుచీ హాస్పిటల్ లో బాధితులకు అందజేసిన సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్ గారు ఉపసర్పంచ్ అగ్గన్నగారి సుదర్శన్ రెడ్డి న్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన వడ్డే శ్రీనివాస్ కుమారుడు విజయ్ కుమార్ కు మరియు కంది మధు కుమారుడు హర్షవర్ధన్ కు ఇద్దరికి వినికిడి లోపం ఉన్నందుకు వినికిడి మిషన్లు ఏర్పాటు చేసేందుకు ఒక్కొక్కరికి 600000/-(ఆరు లక్షల)రూపాయలు ౹ాజ లు అలాగే నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వడ్డే గోవుల మద్దిలేట్టి కుమారుడు మహేష్ కు 250000/-(రెండు లక్షల యాభై వేల రూపాయలు) మరియు కటికె నర్సోజీ గారికి మోకాలి చికిత్స కోసం 150000/-(లక్ష యాభై వేల) రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ౹ాజ లను బాధితులకు అందజేయడం జరిగింది. స్పందించి ౹ాజ మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి కి మంత్రివర్యులు కృష్ణారావు కి గ్రామ ప్రజాప్రతినిధులకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటి ఎస్ఐర్ సర్వే 13వ వార్డులో వంద శాతం పూర్తి



నాగర్ కర్నూల్ రూరల్ జులై 27 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్ఐర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వేలో 13వ వార్డులో వంద శాతం పూర్తి చేసుకున్నారు బిఎల్ఓ లక్ష్మయ్య ,బిఎల్ఎ మిద్దె రమేష్, వడ్డేమాన్ శ్రీకాంత్,వందశాతం పూర్తి చేసినందుకు 13వ వార్డు కౌన్సిలర్ కొత్త గంగాధర్ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని ఎస్ఐఆర్ మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటూ సంతోషం వ్యక్తంచేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ జులై 27 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రజావాణి లోని ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు.

ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చే వేదికగా నిలుస్తోందని, ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ స్వయంగా వినతిపత్రాలను స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా విని సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 54 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

కలెక్టర్ ప్రతి దరఖాస్తును పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో అక్కడికక్కడే చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం కేవలం దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియ మాత్రమే కాదని, ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం చూపే బాధ్యతాయుతమైన వ్యవస్థ అని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వస్తున్నందున, అధికారులు ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు కూడా నిర్లక్ష్యానికి గురికాకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను కూడా ఈ నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించగల ప్రతి ఫిర్యాదును పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని, శాఖల మధ్య సమన్వయంతో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి పురోగతిని నమోదు చేయాలని తెలిపారు.

ఏదైనా కారణాల వల్ల పరిష్కరించడం సాధ్యం కాని ఫిర్యాదుల విషయంలో కూడా సంబంధిత దరఖాస్తుదారులకు స్పష్టమైన కారణాలను పేర్కొంటూ లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు సరైన సమాచారం ఇవ్వడం అధికారుల బాధ్యత అని, ప్రతి ఫిర్యాదుదారుడు తన దరఖాస్తు స్థితిగతులను తెలుసుకునే హక్కు కలిగి ఉంటాడని,

ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదు ప్రభుత్వానికి ప్రజల నుంచి వచ్చిన విలువైన సూచనగా భావించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడటం, వారి సమస్యలను పూర్తిగా వినడం, వెంటనే సంబంధిత శాఖలకు పంపించడం, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కారం చూపడం ద్వారా ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు.

అలాగే శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనం కలిగిన పరిపాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చిన్నయ్య, దేవసహాయం, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి..

### వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి. జానకి

### ఫిర్యాదులపై తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశాలు -- బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ లక్ష్యం...

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 27 (వార్త వేదిక సూర్య ):

ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేలా కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.



ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీసు శాఖను ఆశ్రయించాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడమే తమ లక్ష్యమని ఆమె తెలిపారు.



## కిక్బాక్సింగ్ అసోసియేషన్కు కొత్త కిక్ బాక్సింగ్

వనపర్తి జులై 27( వార్తా వేదిక సూర్య ) :

వనపర్తి జిల్లా కేంద్రంలోని లలిత కళాతోరణంలో జరిగిన సమావేశంలో జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కరాటే శేఖర్, ప్రధాన కార్యదర్శిగా శివకృష్ణ యాదవ్, క్యాషియర్గా ఎస్. వరుణ్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఎంపిక చేశారు. క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## భూ వివాదాలకు కోర్టు ద్వారానే శాశ్వత పరిష్కారం

వనపర్తి జులై 27( వార్తా వేదిక సూర్య ) :



భూ వివాదాలకు కోర్టు ద్వారానే శాశ్వత పరిష్కారం లభిస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీ సునీతారెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 25 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో 18 భూతగాదాలు, భార్యాభర్తల గొడవలకు సంబంధించి 1, పరస్పర వివాదాలకు సంబంధించి 6 ఫిర్యాదులు ఉన్నాయి. వేగవంతమైన స్పందనతో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.

## రైతులకు మద్దతుగా ఎల్లేని దీక్ష

కొల్లాపూర్ జులై 27( వార్తా వేదిక సూర్య ) :



ఎన్మన్బెట్ల రైతులకు మద్దతుగా ఎల్లేని సుధాకర్ రావు గ్రామ రైతులతో కలిసి చెరువులో 24 గంటల దీక్ష చేపట్టారు. రైతులు పూలమాలతో ఆయనకు స్వాగతం పలికి దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ.. చెరువుకు నీరు అందించే వరకు రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం భోజనం చేయకుండా దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 69
మంగళవారం
28, జులై 2026




## ప్రేమ పేరుతో వేధింపులు..

### బాలిక ఆత్మహత్య కేసులో నిందితుడికి 14 రోజుల రిమాండ్....

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 27 (వార్త వేదిక సూర్య ):** వారం రోజుల క్రితం నవాబ్‌పేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేసి, ఆమె ఆత్మహత్యకు కారణమైన కేసులో అదే గ్రామానికి చెందిన నిందితుడు కోస్గి సత్తయ్య ను నవాబుపేట పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు.

నిందితుడిని సోమవారం మహబూబ్‌నగర్ కోర్టులో హాజరుపరచగా, కేసును పరిశీలించిన మెజిస్ట్రేట్ అతనికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. అనంతరం నవాబుపేట పోలీసులు నిందితుడిని జిల్లా జైలుకు తరలించారు.

ఈ ఘటనపై నవాబుపేట ఎస్సై నరేందర్ దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## మతం మారితే ఎస్సీ హోదా పోయినట్టే.. స్పష్టంచేసిన సుప్రీంకోర్టు



న్యూ ఢిల్లీ: షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తి ఇతర మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా తక్షణమే రద్దవుతుందని దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు మరోసారి స్పష్టంచేసింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలను కాదని క్రిస్టియానిటీ లేదా ఇతర మతాలను స్వీకరించిన వ్యక్తులకు ఎస్సీ రిజర్వేషన్లు, కుల ధ్రువీకరణ పత్రాలు చెల్లవంటూ గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. 1950 నాటి రాజ్యాంగ ఉత్తర్వుల ప్రకారం.. హిందూ, సిక్కు, బౌద్ధ మతస్థులు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని, మతం మారిన మరుక్షణమే ఎస్సీ హోదా, దాని ఆధారిత ప్రయోజనాలు ముగుస్తాయని స్పష్టంచేసింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో ఎలాంటి పొరపాటు లేదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. పునఃపరిశీలన పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఒకవేళ ఎవరైనా తిరిగి ఎస్సీ హోదాను పొందాలంటే రాజ్యాంగం నిర్దేశించిన మూడు ప్రధాన నిబంధనలకు (పుట్టుకతో ఎస్సీ అయి ఉండటం, స్వచ్ఛందంగా తిరిగి సొంత మతంలోకి రావడం, మూల కుల సమాజం వారిని ఆమోదించడం) కట్టుబడి ఉండాలని ధర్మాసనం పేర్కొన్నది. సుప్రీంకోర్టు వెలువరించిన ఈ కీలక తీర్పు దేశవ్యాప్తంగా ఉన్న రిజర్వేషన్ విధానాలు, మత మార్పిడి వ్యవహారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.

## మట్టి, ఇసుక మాఫియాలకు మంత్రి తుమ్మల అండ : మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం : ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మట్టి , ఇసుక మాఫియా లకు ( ఘుఅఆ ఝుటఋుం ) అండగా ఉంటూ ప్రోత్సహం ఇస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ( ాబజజుఝుఋు ాాయిుఎ ఎబఝుతీ ) ఆరోపించారు. రఘునాథ పాలెం మండలంలో అనేక మట్టి గుట్టలను అక్రమంగా తవ్వి దోచుకుంటున్నారని విమర్శించారు. గతంలో తప్పుడు ఆరోపణలు చేసిన వారే ఇప్పుడు అరాచకాలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఖమ్మం నియోజకవర్గంలోని ఈర్లపూడి గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన ఆరోగ్యంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేశారని, తనకు ఏదో జరిగిపోయినట్లుగా అసత్య వార్తలు ప్రచారం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తాను ఆరు అడుగుల కటౌట్‌లా నిటారుగా నిలబడి ఉన్నానని, ఎప్పటికీ ప్రజల పక్షాన నిలిచి పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే చరమగీతం పాడతారని జోస్యం చెప్పారు. తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ఏర్పడే వరకు ప్రజలతో కలిసి నిరంతరం పోరాటం కొనసాగిస్తానని మాజీ మంత్రి పేర్కొన్నారు.

## జిల్లా స్థాయి యోగా పోటీల్లో 'ఆరోగ్య జీవన యాత్ర' సభ్యుల ప్రతిభ

### నాలుగు పతకాలు సాధించిన జూలూరుపాడు వాసులు

జూలూరుపాడు, జూలై 27 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని హనుమాన్ బస్తీ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో జూలూరుపాడు మండలానికి చెందిన ఆరోగ్య జీవన యాత్ర బృందం సభ్యులు నాలుగు పథకాలు, ప్రశంసాపత్రాలు సాధించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం ఆరుగురు సభ్యులు ఈ పోటీల్లో పాల్గొనగా, వారిలో నలుగురు పతకాలు సాధించి జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామానికి చెందిన అభ్యర్థులు విజేతలుగా నిలిచారు. ?45-50 సంవత్సరాల విభాగంలో జూలూరుపాడు గ్రామానికి చెందిన తాళ్లూరు నవీన్ మొదటి బహుమతి సాధించగా, వెంగన్నపాలెం గ్రామానికి చెందినవేముల నాగేశ్వరరావు మూడో బహుమతి గెలుచుకున్నారు.

35-40 సంవత్సరాల విభాగంలో వెంగన్నపాలెం గ్రామానికి చెందిన వేల్పుల బోసు ద్వితీయ బహుమతి, పెండ్యాల నరేష్ తృతీయ బహుమతులను కైవసం చేసుకున్నారు. ?ఈ సందర్భంగా విజేతలను ఆరోగ్య జీవన యాత్ర బృందం ప్రతినిధులు అలాగే జిల్లా యోగా అసోసియేషన్ నిర్వాహకులు శాలువాలు, ప్రశంసా పత్రాలతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ?విజేతలు మాట్లాడుతూ .. మానసిక ప్రశాంతతకు శారీరక దృఢత్వానికి యోగా, ధ్యానం, రోజువారీ వాకింగ్ ఎంతో అవసరం అని బద్ధకాన్ని వీడి ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలి అని పేర్కొన్నారు.

# జిల్లా విద్యాధికారిని సస్పెండ్ చేయాలి




## బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్

**నాగర్ కర్నూల్ జులై 27 ( వార్త వేదిక సూర్య) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు మద్దెల బండ సాయిబాబు మాట్లాడుతూ డీఈవో నిర్లక్ష్యంగా ఉన్నారని, రెండు సంవత్సరాల క్రితం అనుమతి లేని పాఠశాల పై ఫిర్యాదు చేయగా నేటికీ దాని ఊసే లేదని ఇలా అనుమతి లేని పాఠశాలలు ఎన్నో జిల్లాలో ఉన్నాయని వాటిపై కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు అమ్ముకోవచ్చని స్వయంగా డీఈఓ చెప్పడం విడ్డూరంగా ఉందని, ఎలాంటి ఫిర్యాదులు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని మండిపడ్డారు. ప్రైవేట్ పాఠశాలలు పాటించాల్సిన జీవో నెంబర్ ఒకటి ప్రకారం ఏ ఒక్క పాఠశాల నిబంధనలు పాటించడం లేదని వాటి పర్యవేక్షణ గాలికి వదిలేసారన్నారు. ఒక్క తిమ్మాజిపేట కస్తూరిబా గాంధీ విద్యాలయ సమస్యనే పరిష్కరించకుండా నేటికీ వాయిదా వేస్తూ ప్రత్యేక అధికారి సుజాతను వెనకేసుకు వస్తున్నారన్నారు . బిజినాపల్లి మండలంలోని లింగసానిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కనీసం బాలికలకు మూత్రశాలలు, త్రాగునీటి వసతి కూడా లేవని వాపోయారు. ఆ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద మంజూరైన నిధులు కల్వకుర్తి మండలంలోని లింగసానిపల్లి పాఠశాలకు బదిలీ చేశారని, ఆ నిధులను తమ పాఠశాలకు బదిలీ చేయమని ప్రధానోపాధ్యాయులు ఉత్తరం రాసి సంవత్సరం దాటినా నేటి వరకు ఫలితం శూన్యం. ఇలా పలు సంఘటనలలో ఒకరు చేసిన తప్పుకు మరొక సిబ్బందికి నోటీసులు జారీ చేశారని విమర్శించారు. సమాచార హక్కు చట్టాన్ని పూర్తిగా పక్కదోవ పట్టిస్తున్నారని, తప్పుడు సమాచారం ఇచ్చిన ఎంఈఓ లపై చర్యలు తీసుకోవాల్సిన డీఈఓ గారే స్వయంగా తప్పుడు సమాచారం ఇస్తున్నారన్నారు. జిల్లాలో విద్యాసంస్థల పర్యవేక్షణలో విద్యాధికారి విఫలమయ్యారని జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే డీఈఓ గారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు డీఈఓ గారికి ఇచ్చిన పలు ఫిర్యాదులను పరిష్కరించలేదని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎఫ్ నాయకులు జన్ను ఆంజనేయులు, వరుణ్, జగదీష్, బాలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



### ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని...

### కళాశాల ప్రిన్సిపాల్...

### ఎన్ఎస్ఎస్--ఎన్‌సీసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు,...

**మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 27 (వార్త వేదిక సూర్య ):** యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చైతన్యం కల్పించేందుకు డా. బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్లలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో, ఎన్‌సీసీ సహకారంతో సోమవారం సెమినార్ హాల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణలో శిక్షా విధానమా? పునరావాసమా? ఏది ప్రభావవంతం?" అనే అంశంపై వక్తృత్వ పోటీ, "మాదకద్రవ్యాలకు నో చెప్పండి -- జీవితాన్ని ఎంచుకోండి" అనే అంశంపై పోస్టర్, నినాదాల రచన పోటీలు, అలాగే మాదకద్రవ్యాల నిర్మూలనపై 5 నుంచి 7 నిమిషాల నాటికల పోటీలు నిర్వహించారు.

పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, సమాజంలో అవగాహన పెంపొందించే సందేశాలను అందించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు డా. వి. శ్రీనివాసులు, శ్రీ వి. వేణు, ఎన్‌సీసీ కోఆర్డినేటర్ లెఫ్టినెంట్ టి. రాజేశ్వరి కీలక పాత్ర పోషించారు.

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వాలంటీర్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రూ.15 లక్షల విలువైన ఆధునిక శస్త్ర చికిత్స పరికరాలు



### ముడా నిధులతో వైద్య సేవల బలోపేతం -- ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేత...

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యమే లక్ష్యం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 27 (వార్త వేదిక సూర్య ):** మహబూబ్‌నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచే దిశగా కీలక ముందడుగు పడింది. ముడా నిధుల నుంచి రూ.15 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన అధునాతన శస్త్ర చికిత్స పరికరాలను ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఆసుపత్రికి అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఆధునిక వైద్య పరికరాల అందుబాటుతో అత్యవసర శస్త్ర చికిత్సలు మరింత సమర్థవంతంగా నిర్వహించే అవకాశం ఉంటుందని, రోగులకు నాణ్యమైన చికిత్స అందుతుందని పేర్కొన్నారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీరతో పాటు వైద్యులు, సిబ్బంది ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరికరాలను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కార్పొరేటర్లు సల్మాన్, షబ్బీర్ అహ్మద్, రమేష్ రెడ్డి, ఫక్ర, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, సాదుల్లా తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్



## అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి...

### రూ.40 లక్షలతో నిర్మించిన అభివృద్ధి పనులకు ప్రారంభం...

### గొల్లబండ తాండాలో మల్టీపర్పస్ షెడ్, పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభం...

### వీరన్నపేటలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 27 (వార్త వేదిక సూర్య ):**



అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నగర పరిధిలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

గొల్లబండ తాండాలో ముడా నిధులతో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన మల్టీపర్పస్ షెడ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, అనంతరం అదే నిధులతో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాల ప్రహరీ గోడ ను ప్రారంభించారు. విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, పాఠశాలకు త్వరలోనే నూతన భవన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.

తదుపరి వీరన్నపేటలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు గృహ వసతి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

అంతకుముందు గొల్లబండ తాండాలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. దేవాలయాలు, విద్యాసంస్థలు, గృహ వసతి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాల సమగ్ర పురోగతి సాధ్యమవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్.పీ. వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు చలువగాలి శ్రీనివాస్, తాహెర్, మోసిన్, రమేష్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఖాజా పాషా, సల్మాన్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మలు రాజకీయంగా మరింత ఎదగాలి

### రమేష్ ఆచారి....

### విశ్వకర్మ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం

### జడ్చర్ల జట్టుకు విజేత కప్‌తో పాటు రూ.12,000 నగదు బహుమతి...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 27 (వార్త వేదిక సూర్య ):**



నగర స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో జూలై 23 నుంచి 27 వరకు నిర్వహించిన విశ్వకర్మ ప్రీమియర్ లీగ్ (వీపీఎల్ ) క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 10 జట్లు పాల్గొని క్రీడాస్ఫూర్తితో పోటీపడ్డాయి.

సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జడ్చర్ల జట్టు విజేతగా నిలవగా, మహమ్మదాబాద్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత జడ్చర్ల జట్టుకు కప్‌తో పాటు రూ.12,000 నగదు బహుమతిని, రన్నరప్ మహమ్మదాబాద్ జట్టుకు కప్‌తో పాటు రూ.6,000 నగదు బహుమతిని నగర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు యన్మన్ గండ్ల రమేష్ ఆచారి సంఘ పెద్దలతో కలిసి వీకేసీ తరపున అందజేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో సంఘ పెద్దలు గడ్డమీద రేణుకాచారి, శేఖర్ ఆచారి, వీకేసి ఫౌండర్ చైర్మన్ విశ్వనాధులు,పుష్పగిరి జిల్లా అధ్యక్షుడు గుడ్ మార్నింగ్ శేఖర్ ఆచారి, అడ్వకేట్ వీరబ్రహ్మచారి, డాక్టర్ శ్రీనివాస్, హెడ్మాస్టర్ తదితరులు పాల్గొన్నారు. వారు విశ్వకర్మ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొన్న అన్ని జట్లను, క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నగర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు యన్మన్ గండ్ల రమేష్ ఆచారి మాట్లాడుతూ, విశ్వకర్మలు రాజకీయంగా మరింత ఎదగాలి. అలాగే వృత్తి నైపుణ్యాల్లో ఆధునిక సాంకేతికతను నేర్చుకుని కొత్త పంథాలో ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు.




# వృద్ధ దంపతులను మోసం చేసి బంగారు మంగళసూత్రం అపహరించిన ఇద్దరు నిందితుల అరెస్ట్

**చోరీ సొత్తు స్వాధీనం**

**బీబీనగర్: జులై 27 (వార్తా వేదిక సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, భువనగిరి డివిజన్ డీఎస్పీ బి. రవీందర్ పర్యవేక్షణలో బీబీనగర్ పోలీసులు చైన్ స్నాచింగ్ కేసును విజయవంతంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. బీబీనగర్ పోలీస్ స్టేషన్ క్రైం నెం. 241/2026, సెక్షన్ 304(2) బీఎన్ఎస్ కేసు వివరాల ప్రకారం, 2026 జూలై 12న బీబీనగర్‌కు చెందిన శ్రీమతి కుక్కడువు అందాలు (65) తన భర్తతో కలిసి ఇంటి వద్ద ఉండగా, ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు తమను ప్రభుత్వ ప్రతినిధులుగా పరిచయం చేసుకుని, ప్రభుత్వం అందించే ఉచిత బియ్యం పథకానికి సంబంధించిన ఫోటోను అప్లోడ్ చేయాల్సి ఉంది అంటూ నమ్మించారు. ఫోటో తీసేందుకు మెడలో ఉన్న బంగారు మంగళ సూత్రాన్ని తొలగించాలని చెప్పడంతో బాధితురాలు దానిని తీసి తన భర్తకు ఇచ్చింది. అదే సమయంలో నిందితులు బాధితురాలిని తోసివేసి, ఆమె భర్త చేతిలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు మంగళసూత్రాన్ని అపహరించి ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన బీబీనగర్ పోలీసులు, విశ్వసనీయ సమాచారం మేరకు 2026 జూలై 26న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు.






**అరెస్టైన నిందితులు:**

సింహాద్రి గంగాధరప్ప (22), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, సత్యసాయి జిల్లా.

జంగాల శివరాజ్ (38), కర్ణాటక రాష్ట్రం, చిక్కబళ్లాపూర్ జిల్లా.

నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నవి: 30 గ్రాముల బంగారు మంగళసూత్రం ఎన్ఎస్--200 పల్సర్ మోటార్ సైకిల్ ఐఫోన్ మొబైల్ ఫోన్నిందితులు ప్రధానంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని, ప్రభుత్వ ఉచిత బియ్యం, పెన్షన్, కేవైసీ లేదా ఇతర సంక్షేమ పథకాల పేరుతో నమ్మకం కల్పించి, ఫోటో తీసేందుకు బంగారు గొలుసు లేదా మంగళసూత్రం తీసేయాలని చెప్పి, ఆభరణాలను అపహరించి పరారయ్యేవారని దర్యాప్తులో వెల్లడైంది.

అలాగే, నిందితులపై ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షి, పెనుకొండ, గోరంట్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ఆస్తి నేరాలకు సంబంధించిన కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసును ఛేదించడంలో బీబీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ శ్రీ ఎన్. రమేష్, హెడ్ కానిస్టేబుల్ బి. అంజయ్య, పోలీస్ కానిస్టేబుళ్లు పి. శ్రీనివాస్, జి. జనార్ధన్, అలాగే భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కొండారెడ్డి, రమేష్ విశేష కృషి చేశారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని నార్కెట్ పల్లి మహాధర్నా

**- విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9, యాక్ట్ ను రద్దు చేయాలి**

**- ప్రభుత్వ నాయకులు కమిషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు**



**నార్కెట్ పల్లి జూలై 28 (వార్తా వేదిక సూర్య )** విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని వేల మంది విద్యార్థులతో లినార్కెట్ పల్లి లో మహా ధర్నా విద్యార్థి నాయకులకు పోలీసులకు తోపులాట ఏకధాటిగా విద్యార్థులపై దాడి చేసిన పోలీసులు బస్సుల పైకెక్కి నినాదాలు చేసిన విద్యార్థి నాయకులు తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, ఆధ్వర్యంలో జరిగిన ధర్నా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, టిఆర్ఎస్ నాయకులు అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు. నార్కెట్ పల్లి లో మహాధర్నా రాస్తారోకో చేశారు విద్యార్థులు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాత్రను రద్దు చేయాలన్నారు విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి, పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి,, వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికమూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలమతనం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్స్‌కు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్రంలో ఎలాంటి మార్పు లేదు హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను తుంగలోకి తొక్కి ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని బెదిరిస్తుంది ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున వీూ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్ బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, పాలకూరి రమేష్, డెక్కంటి గణేష్ చిలువేరు సిలువేరు నాగరాజు, పి సర్వయ్య గౌడ్,కారంపూడి సాయి, తేజ, మహేష్, బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, జినుకల కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు సురేష్, మనీష్, అనిత, లింగస్వామి, వినయ్, వెంకట్, భాస్కర్, రమాదేవి, ఉషశ్రీ, ఉదయ్ శ్రీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ

**నకిరేకల్ : జూలై 28 (వార్తా వేదిక సూర్య) :** నకిరేకల్ మున్సిపాలిటీ లో 17వ వార్డు మహిళలకు సోమవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇందిర మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, మహిళల సంక్షేమం మరియు సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అని తెలిపారు. ప్రతి అర్హులైన మహిళకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. చీరలు అందుకున్న మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ వార్డు ప్రతినిధులు, అధికారులు, మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామన్నపేట జులై 27( వార్త వేదిక సూర్య )**

రామన్నపేట మండల కేంద్రానికి చెందిన స్కూల్ కు చెందిన 1999-2000 కు చెందిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు అందరు కలిసి సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనాన్ని అమృతవనం లో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హై స్కూల్ కరస్పాండెంట్ స్వర్గీయ నాగేందర్ సతీమణి వీరమణి టీచర్ హాజరు అయినారు. ఈ సందర్భంగా స్నేహితులందరూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను, తమకు విద్యాబుద్ధులు నేర్పిన టీచర్స్,ని జ్ఞాపకం చేసుకున్నారు. స్నేహితులందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని వారి వారి వృత్తి వ్యాపారాలు వారి పిల్లల చదువులను తెలుసుకొని చాలా సంతోషపడ్డారు. ఈ సందర్భంగా స్నేహితులందరూ కలిసి వీరమణి మేడం కు సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో మిర్యాల. మల్లేష్, లవణం రవి, మోటే నరసింహ,కాడే రాజేందర్, ఆకవరపు భాను,ఈతపుల ఉదయ్.లగ్గొని మహేష్,శ్రావణి, స్వప్న, సరస్వతి, విజయలక్ష్మి, బండ లింగస్వామి, ప్రవీణ్, కొండ మల్లేష్, పురుషోత్తం రెడ్డి, ఐలమ్మ, అరుణ, చక్రపాణి, నదీమ్,గోరిగే రవి, రావిటి పరమేష్, అంబంటి రవి,లావణ్య, రజిత, రేణుక, రజిని తదితరులు పాల్గొన్నారు.



# స్లాటర్ హౌస్ కట్టించాలని చెర్మెన్‌కు అబిద్ అలీ వినతి

**భువనగిరి టౌన్ జూలై 27, వార్త వేదిక సూర్య :** భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్‌కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అబిద్ అలీ ఈ సందర్భంగా మాట్లాడుతూ మటన్ దుకాణ దారులు వారికి స్లాటర్ హౌస్ లేక వారి ఇంటి వద్దనే దానిని కోసి అమ్ముతున్నారు వారు ఏమి కొస్తున్నారో కూడా అర్థం కాని ప్రజలు అయోమయానికి గురవుతున్న పరిస్థితి ఏర్పడింది. కావున వారికి పాత స్లాటర్ హౌస్ పునరుద్ధరించి ఇవ్వాలి లేకుంటే కొత్త స్లాటర్ హౌస్ కట్టించి ఇవ్వాలి అప్పుడు వాళ్ళ ఇబ్బందులు తొలిగి పోతాయి అలాగే ప్రజలు కూడా అయోమయానికి గురవ్వరు. ఎందుకంటే స్లాటర్ హౌస్ లో కోయ్యానికి వచ్చినప్పుడు వారికి ఒక వేటర్నిటీ డాక్టర్ చెకప్ చేసి ఇది కొయ్యొచ్చు లేదా అని టెస్ట్ చేసి వారికి ఒక ముద్ర వేస్తారు వారు ముద్ర వేశాకే వాళ్ళు కోసి అమ్ము కోవాలి. గతంలో ఇలాగే జరిగేది. ఇప్పుడు అలా చేయడం లేదు. కావున దీనివల్ల ప్రజలకు అనారోగ్యాలు కూడా వచ్చే అవకాశం ఉంది. కాబట్టి అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని అలాగే వారికి ఒక స్లాటర్ హౌస్ కట్టించాలని కోరుతున్నాను.



# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

**నీట్ పేపర్ లీక్ వల్ల ప్రాణాలు కోల్పోయిన.. విద్యార్థులకు నివాళి**




**భువనగిరి టౌన్ జూలై 27, వార్త వేదిక సూర్య**

నీట్ పేపర్ లీక్ వల్ల మానసిక వేదనతో ఆత్మహత్యలు చేసుకుని ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కాగడాలు, కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అవేస్ ఉల్ రహమాన్ పిసిసి సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ వల్ల దాదాపు 21 మంది విద్యార్థులు వారి ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది విద్యార్థులు ఆందోళనలో తీవ్రంగా గాయపడ్డారని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, కేంద్రంలోని భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో విద్వేషాన్ని పెంచి పోషించే పనిలో తప్ప ఇతర ఎవరి బాధలను పట్టించుకునే పరిస్థితిలో లేదని కేంద్ర బీజేపీ ప్రభుత్వంలో ఇప్పటివరకు 1542 సార్లు వివిధ పరీక్షల పేపరు లీక అయ్యాయని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో చేతులు దులుపుకుంటే చూస్తూ ఊరుకోమని , ఢిల్లీ లాఠీఛార్జ్ విద్యార్థులపై దాడికి బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, చనిపోయిన విద్యార్థుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగడి నాగరాజు, గుర్రాల శ్రీను, ఎండి బురాన్,పోలిశెట్టి అనిల్ కుమార్, సూదగాని రాజు, ఎండి బబ్లు, ఎండి మజార్, బెండే లాల్ రాజ్, కాకునూరి మహేందర్ ,నాగారం శంకర్, బింగి నరేష్,ఏడుమేకల మహేష్, బట్టు సందీప్, సూర్పంగ చందు, బొల్లేపల్లి వినయ్, రఫియోద్దిన్, కొల్లూరి రాజు,పోత్నాక్ సన్నీ, అసద్ , మసూద్,, రేగు రమేష్,పుట్ట శివ, భూషపాక శివ చరణ్, తదితరులు పాల్గొన్నారు

# బస్తీ దవఖానాలో పోస్టులు భర్తీ చేయాలి

**- ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి**

**భువనగిరి టౌన్ జూలై 27, వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలో సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్తి దవఖానాలను సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ పేదలకు వైద్యం అందుబాటులో ఉండాలని గత ప్రభుత్వం బస్తి దవఖానాలను ఏర్పాటు చేయడమైనది అని అన్నారు. భువనగిరి పట్టణంలో రెడ్డి వాడ, తారకరామ నగర్, హనుమాన్ వాడ లో బస్తీ దోవకానాలను ఏర్పాటు చేయడమైనది అర్బన్ కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు సరైన అందుబాటులో లేకుండా ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడమైనది రైలు గేటు అడ్డం ఉండడం వల్ల అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లడం లేదు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. మూడు సంవత్సరాల నుండి రెడ్డి వాడలో ఉన్న బస్తీ దోఖానాలో డాక్టర్ పోస్టులను భర్తీ చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యమని అన్నారు. ప్రజల ఆరోగ్యాలను ఒక వైపు వర్షాలు లేక ఎండలు కొడుతూ వైరస్ బారిన పడుతున్నారు వెంటనే డాక్టర్ భర్తీలను చేయాలని సిపిఐ ఎం పట్టణ కమిటీ కోరింది లేని పక్షంలో హాస్పటల్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ సెక్రటేరియట్ సభ్యులు గంధ మల్ల మాతయ్య, పట్టణ నాయకులు వల్దాస్ అంజయ్య, మన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.



# దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న బండారు యాదగిరి

**సంగారెడ్డి ప్రతినిధి, వార్తా వేదిక సూర్య :** హత్నూర సమీపంలోని పురాతన దత్తలయ్య గుట్టలో వెలసిన దత్తాత్రేయ స్వామి క్షేత్రాన్ని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యు జె- ఐ జె యు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి సోమవారం సందర్శించారు. దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ సభాపతి శర్మ ఆధ్వర్యంలో పూజారులు చంద్రప్రకాష్ శర్మ, సూర్య ప్రకాష్ శర్మ అర్చన జరిపారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆలయ మర్యాదలతో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరిని సత్కరించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ... ఈ దత్తాత్రేయ క్షేత్రానికి 650 సంవత్సరాల చరిత్ర ఉన్నదని అన్నారు. ఈ క్షేత్రంలో ఏటా గురు పౌర్ణమిని పురస్కరించుకొని మూడు రోజులపాటు పెద్ద ఎత్తున బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అందుకని స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు తో పాటు పరిసర జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు ఈ క్షేత్రానికి వస్తారు. ఈసారి కూడా సోమవారం ఉదయం ఈ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, చండీ హోమం, ద్వీప ప్రజ్వలన జరిపారు. దత్తాత్రేయునికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. గురు పౌర్ణమిని పురస్కరి ంచుకొని తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ చైర్మన్ సభాపతి శర్మ తెలిపారు. వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) మాజీ ప్రధాన కార్యదర్శి పానుగంటి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు శివన్న జైన్ ,వెన్న చక్రేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి

**సిపిఎం డిమాండ్**

**మోత్కూరు, జూలై 27 ( వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని,సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం జిల్లా కమిటీ పిలుపు మేరకు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ నిరోషాకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మోత్కూరు పి హెచ్ సికి ప్రతిరోజు దాదాపు 100 నుండి 120మంది పేషెంట్లు వస్తున్నారని కానీ ఈ ఆసుపత్రి లో కనీసవసతులైన మంచినీరు,మరగుదొడ్లు వినియోగంలో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ముగ్గురు డాక్టర్లు ఉండవలసిన పీ హెచ్ సిలో కేవలం ఒక్కరూ మాత్రమే అందుబాటులో ఉంటున్నారన్నారు. పి. హెచ్.సి లో ఇద్దరు డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో పాటు దత్తప్పగూడెం, పొడిచేడు గ్రామాల ఎ.ఎన్ ఎం పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆసుపత్రిలో ప్రసూతి గదులు ఇరుకుగా ఉన్నాయని తెలిపారు. సుమారు 60 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవ నం శిదీలావస్థకు చేరిందని, ప్రజల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటును వెంటనే ప్రారంభించాలని కోరారు. ఎన్నికల ముందు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మా ర్చుతానని హామీ ఇచ్చారని, దాదాపు 3 సంవత్సరాలు కావస్తున్నా ఆయన మాటలు నీటి మూటలే మిగిలాయని విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి శిదిలావస్థలో ఉన్న పి హెచ్ సికి కొత్త భవనం నిర్మించి, 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ,పట్టణ కమిటీ సభ్యులు కందుకూరి నర్సింహ్మ,,పిట్టల చంద్రయ్య, పిట్టల కిష్టయ్య,గుండు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి

**ఎంఈఓ ఆఫీస్ ముందు సిపిఎం ధర్నా**



**వలిగొండ : జూలై 27 ( వార్తా వేదిక సూర్య )** ప్రభుత్వ పాఠశాలల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున వలిగొండ ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహి ంచారు అనంతరం ఎంఐఎస్ కోఆర్డినేటర్ సువర్ణ కు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్య దర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నేటికీ యూ నిఫామ్స్ అందించలేదని వెంటనే యూనిఫారాలు అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీసీ కెమెరాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం డైరీలను అందించాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెంటనే ప్రహరీ గోడను నిర్మించాలని అదేవిధంగా మండల వ్యాప్తంగా అనేక పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని పేరుతో పాఠశాలలను తొలగించే ప్రయత్నాన్ని ప్రభు త్వం వెంటనే మాను కోవాలని, డిప్యూటేషన్ పేరుతో ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలకు టీచర్ల బదిలీలను ఆపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మొగిలి పాక గోపాల్,కొండే కిష్టయ్య, దుబ్బ లింగం,కవిడే సురేష్,భీమనబోయిన జంగాయ్య, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు వేముల నాగరాజు, ధ్యానబోయిన యాదగిరి, కొండూరు సత్తయ్య,ఉండాటి పాపయ్య, గంగాపురం వెంకటేశం,ఏటెల్లి నరసింహ, కందుల మత్స్యగిరి,కంబాలపల్లి మల్లేశం, పాల్గొన్నారు.

# బ్రెయిన్ హెమిరేజ్‌తో యువకుడు మృతి

**మోత్కూరు, జూలై 27 ( వార్తా వేదిక సూర్య):**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ కు చెందిన ఆరే జాహంగీర్ (37) అనే యువకుడు బ్రెయిన్ హెమిరేజ్ తో సోమవారం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. జాహంగీర్ ఆదివారం మోత్కూరు పట్టణంలోని వైజె గార్డెన్ సమీపంలో స్పృహ తప్పి పడిపోయారు. అతడిని స్థానిక ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండడంతో భువనగిరి ఏరియా ఆసుపత్రికి అక్కడ నుంచి చికిత్స నిమిత్తం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.. చికిత్స పొందుతూ జాహంగీర్ మృతి చెందారు. జాహంగీర్ ఇసుక బండితో రోజు కూలీ చేసుకుంటూ జీవనం సాగించేవాడు. జాహంగీర్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన జాహంగీర్ మృతితో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయినట్లు అయ్యింది. ప్రభుత్వం ఆ కుటుంబానికి తగిన ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పలువురు కోరారు.



వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 69 ॥ మంగళవారం జులై 28, 2026 ॥




# తాజ్పూర్ సర్పంచ్ సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో పనుల పరిశీలన



**భువనగిరి టౌన్ జులై 27, (వార్త వేదిక సూర్య)**
తాజ్ పూర్ లో సర్పంచ్ ర్యాకల సంతోషా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం వీబీగ్రామ్ పథకం క్రింద ఊరికోక ఊట కుంట, ప్రతి రైతుకు ఫారం పండ్ లు,మరియు గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు(మేజిక్ సోక్ పిట్ )ఏర్పాటు చేయాలని ఆ దేశించడం జరిగింది..ఇందులో భాగంగా ఈ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ నూతనంగా గ్రామ పంచాయతీ తరుపున ఏర్పాటు చేసిన ఫారమ్ పండ్ ను పరిశీలించడం జరిగింది..మరియు నూతనంగా నిర్మాణమైన ఇండ్లు మరియు ఇతర ఇంకుడు గుంతలు లేని ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించడంతోపాటు ఈరోజు దాదాపు 20 ఇంకుడు గుంతలకు ముగ్గు పోసి పనులు ప్రారంభించడం జరిగింది...అదే విధంగా గతంలో నిర్మించిన ఇంకుడు గుంతలు పరిశీలించడం జరిగింది... సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాత్రమే కాదు గ్రామంలో ఇంకా ఎవరైనా సరే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించడం జరిగింది. దీనివల్ల భూగర్భ జలాలు మనకు ఎంతో పెరుగుతాయని మురికి నీరు నిల్వ కాకుండా ఉండడంవల్ల అంటు రోగాలు ప్రబలకుండా ఉంటాయని కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మించుకోవాలని ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్క ఇంకుడు గుంతకు 6500/- చెల్లిస్తుంది. కావున ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకొని గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీకి సహకరించాలని తెలియజేయడం జరిగింది...ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాల్ రాజ్, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, ఎఫ్ ఏ రామస్వామి, కారోబార్ సుగుణాకర్... ఇళ్లకు సంబందించిన యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**నకిరేకల్ జులై 27 (వార్తా వేదిక సూర్య) :**
ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ప్రక్రియలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమీక్ష సమావేశాలు నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన తహసిల్దార్లు మరియు బి ఎల్ ఎ లతో వేరు వేరుగా జరిగిన ఈ సమావేశల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం పార్టీ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని. ఎలాంటి తప్పులు, లోపాలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ గడువులోపు ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఈఆర్వో లెవల్ కోఆర్డినేటర్ చామల శ్రీనివాస్, మండల, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బి ఎల్ ఎ లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమృద్ధిగా వర్షాలు కురవాలని గ్రామదేవతలకు జలాభిషేకం

**- చందేపల్లిలో వరుణ దేవుని కరుణ కోసం కప్ప కాముడు, బతుకమ్మ ఆటలు**

**- పండిట్ ఆకుల కోటేశ్వర్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**



**మోటకొండూరు/వార్త వేదిక సూర్య :-**
వరుణ దేవుడు కరుణించి గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మండలంలోని చందేపల్లి గ్రామంలో పండిట్ ఆకుల కోటేశ్వర్ పంతులు ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడి తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం గ్రామంలో కప్ప కాముడి ఆటను కూడా ఆడారు. కప్పకు నీళ్లు పోస్తూ, వరుణుడిని వేడుకుంటూ మహిళలు పాడిన పాటలు గ్రామీణ ఆచారాన్ని కళ్లకు కట్టాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామంలో వర్షాల సమృద్ధిగా కురవాలని గ్రామదేవతలను మొక్కుకున్నారు.




# కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఎమ్మెల్యే మందుల సామేలు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**





**చౌటుప్పల్ జులై 27 వార్తా వేదిక సూర్య**
తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కోమటిరెడ్డి బ్రదర్స్ కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లక్కారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్ మాట్లాడుతూ అన్ని కులాల ఓట్లతో 50 వేల మెజార్టీతో గెలిచిన మందుల సామెల్ దళితుల కార్డుతో తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో కొత్త పంచాయతీ తీసుకువస్తున్నాడని అందుకు తుంగతుర్తిలోని 66 వేల దళితుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో రాజగోపాల్ రెడ్డి దయవల్లే టికెట్ వచ్చిందని చెప్పిన సామెల్ నేడు ఎవరి దయా వల్ల టికెట్ రాలేదని చెప్పడం విడ్డూరమని అన్నారు. ఎమ్మెల్యే తప్పును కప్పిపుచ్చుకోవడం వల్ల కులం ప్రస్తావన తీసుకొస్తున్నాడని అన్నారు. నియోజకవర్గంలో నిన్ను గెలిపించిన ఏ ఒక్క దళితునికి నువ్వు పదవులు ఇచ్చావో చెప్పాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయకుండా నీ అభివృద్ధి కోసమే పాలన కొనసాగిస్తున్నావని విమర్శించారు. తుంగతుర్తి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అన్యాయం జరగవద్దని అన్న రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలలో తప్పేముందో చెప్పాలని అన్నారు. మంత్రి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించేందుకు వస్తే నీకు కలిగిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.

ఎస్సీ సెల్ ఉపాధ్యక్షునిగా నీ పెద్ద కొడుకు కి ఇచ్చినావు, రెండో కొడుకుకు కాంట్రాక్టులు కట్టబెడుతున్నావు, నీ కొడుకులు నియోజకవర్గంలోని ఏ కార్యకర్తను, నాయకుడిని ఆదుకున్నారో చెప్పాలని అన్నారు. 20 సంవత్సరాలుగా కాంగ్రెస్లో నిక్కాస్ అయిన కార్యకర్తగా పనిచేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు పదవులు ఇవ్వకుండా, కాసుల కక్కుర్తి కోసం మండల అధ్యక్ష పదవులు అమ్ముకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరెడ్డి, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్,కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.,

# వాతావరణం అనుగుణంగా రైతులు పంటలను సాగుచేసుకోవాలి

**మోత్కూరు, జులై 27 ( వార్తా వేదిక సూర్య ):** ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామాయ పంటలను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి కోరారు. వర్ష బావ పరిస్థితుల్లో నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాన్ని అనుసరిస్తూ సోమవారం మండలంలోని అనాజిపురం రైతువేదిక లో రైతులతో కలిసి విత్తనమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాల లభ్యత,సాగులో నాణ్యమైన విత్తనాల ప్రాముఖ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈవర్షబావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రధానంగా కంది పంటను సాగుకు ప్రోత్సహిస్తున్నామని, వైవిధ్యీకరణ ద్వారా రైతులకు వాతావరణ పరిస్థితులు అనుగుణంగా పంటలు ఎంపిక చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ విత్తనమేళా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో ఉన్న మన గ్రోమోర్ ఆగ్రోస్, శ్రీ బాలాజీ, శ్రీరామ కిసాన్ అగ్రిమాల్ విత్తన విక్రయ కేంద్రాల ద్వారా అందుబాటులో ఉన్న కంది విత్తనాలను రైతుల ముందు ప్రదర్శించారు.




ఈనెల 28 అనాజిపురం, 29 పాటిమట్ల, 30 దత్తప్పగూడెం,31 అనాజిపురం రైతు వేదికలలో ప్రత్యామ్నాయ పంటల సాగు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఆర్ సింహప్రసాద్, జి సోమప్ప,పంచాయతీ కార్యదర్శి అనిత రైతులు పాల్గొన్నారు.

# విత్తనమేల కార్యక్రమం ప్రారంభం

**రామన్నపేట జులై 27( వార్త వేదిక సూర్య )** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని మెట్ట (వర్షాధార) పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీఖాన్ తెలియజేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విత్తనమేల కార్యక్రమాన్ని పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మరియు రామన్నపేట ఉప సర్పంచ్ మోటె రమేష్ తో కలిసి ప్రారంభించారు.రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా స్థానిక పరిస్థితులకు అనుకూలమైన వర్షాధార పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చు అని,రైతుల సౌకర్యార్థం అవసరమైన మెట్ట పంటల విత్తనాలను సంబంధిత రైతు వేదికలలో అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు . చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన రైతులు స్వల్పకాలికంగా పండే కందులు, మినుములు కూరగాయలకు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జమీరుద్దీన్, వనం చంద్రశేఖర్, నాసర్, నోముల ప్రవీణ్ కుమార్, రైతులు ఉప్పలయ్య, యాదాసు రాములు, యాదమ్మ,సరిత నరసింహ, వ్యవసాయవిస్తరణ అధికారులు ఎం. శ్రీనివాస్, పి.శ్రీనివాస్, వి.కీర్తన,ఈ.లావణ్య లు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ మా విద్యార్థులే మేటి

**- రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి అభినందనలు**

**- జిల్లా స్థాయిలో సత్తా చాటిన ముత్తిరెడ్డిగూడెం మానస విద్యా మందిర్ విద్యార్థులు**

**మోటకొండూరు /వార్త వేదిక సూర్య:-** చదువుతో పాటు క్రీడల్లోనూ తమ విద్యార్థులు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని మానస విద్యా మందిర్ హై స్కూల్ (బిఎంఆర్ఎస్) చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో గల మానస విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ అపూర్వ విజయం తమ పాఠశాలకు, ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణమని మల్లారెడ్డి కొనియాడారు. విద్యార్థులను ప్రోత్సహించడంలో తమ యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఏ. హార్తిక్ రెడ్డి, ఎం. వర్షిత్ రెడ్డి, ఆర్. మోక్ష, జె. అశ్వత్, పి. నిహారిక, ఎస్. శివకుమార్, బి. ఆర్యన్ లను చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. రాబోయే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లోనూ వీరు తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని చైర్మన్ మల్లారెడ్డి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సోనీ, పి ఈ టి శ్రీలత, నవనీత, అనిఫ్ తదితరులు పాల్గొన్నారు.




# శస్త్రచికిత్స బాధితునికి మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ఆర్థిక సహాయం



**మోత్కూరు,జులై 27 ( వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీకి చెందిన కూరెళ్ళ పరుశురాం ప్రతిరోజు మాదిరిగానే సెంట్రీ పనులు చేస్తుండగా ఇటీవల ప్రమాదవశాత్తు ఓ ఇంటి భవనంపై నుండి పడడంతో కాలు విరిగి శస్త్రచికిత్స నిర్వహించారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరుశురాంకు మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ దాతలు,సభ్యులు అందించిన రూ.12 వేలు ఆర్థిక సహాయాన్ని పట్టణ ఆర్యవైశ్య సంఘం ,చేనేత సహకార సంఘం అధ్యక్షులు మొగుళ్ళపల్లి సోమయ్య, వంగరి రాములు,జిల్లా అక్రిడేషన్ సభ్యులు ఎలిమినేటి జాహంగీర్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మోత్కూర్ సామాజిక సేవలో ముందంజలో ఉండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి,,వాట్సప్ గ్రూప్ ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు,ఎం.డి.షాకీర్,చోల్లేటి నరేశ్,మొరిగాల శ్రీను,కోమటి జనార్దన్,మురారిశెట్టి శ్రీను, బందెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లివ్‌లైఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వెయిట్ లాస్ ఛాలెంజ్ విజయవంతం




**హైదరాబాద్ ,వార్త వేదిక సూర్య:** ప్రజల్లో ఊబకాయం, జీవనశైలి వ్యాధులపై అవగాహన పెంచుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా లివ్‌లైఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన “భారత్‌లోనే అతిపెద్ద మూడు నెలల వెయిట్ లాస్ ఛాలెంజ్” విజయవంతంగా ముగిసింది. ఓఎస్ఎస్ఐ ప్రెసిడెంట్-ఎలెక్ట్, లివ్‌లైఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా. నందకిషోర్ దుక్కిపాటి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వేలాది మంది పాల్గొని విశేష ఫలితాలను సాధించారు. ఈ కార్యక్రమం పూర్తైన సందర్భంగా గోల్కొండలోని హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్ లో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు, పలువురు ప్రముఖులు ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు. ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలను ఆశించకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ వెయిట్ లాస్ ఛాలెంజ్‌ను నిర్వహించడం ఎంతో అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ డా. విజయానంద్ రెడ్డి ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందిస్తూ నేటి కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, కూర్చునే జీవనశైలి కారణంగా ప్రజల్లో ఊబకాయం పెరుగుతోందని, ఇలాంటి ఆరోగ్య ఉద్యమాలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని, ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒక సభ్యుడు కేవలం మూడు నెలల్లోనే 15 నుంచి 18 కిలోల వరకు బరువు తగ్గి, తన గట్ హెల్త్, శారీరక దృఢత్వం, జీవనశైలిలో గణనీయమైన మార్పు వచ్చిందని తెలిపారు. ఇప్పుడు ప్రతి రోజును ఉత్సాహంగా ప్రారంభిస్తున్నానని, ఈ కార్యక్రమం తన జీవితాన్నే మార్చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డా. నందకిషోర్ దుక్కిపాటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**